తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, అక్టోబర్ 23, 2025 | సంపుటి-1 సంచిక-310 పేజీలు-10


The Largest Readers Local Digital Daily


## మాస్టారుగా కలెక్టర్ రాహుల్ రాజ్

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం
- జిల్లాలో 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
- ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధం
- బిల్లులు త్వరగా చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

6






# రహదారుల్లో మృత్యు ఘోష!

### నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి

- కన్నవారికి శోకం తప్ప మిగిలేది లేదు
- గాలిలో కలిసిపోతున్న విలువైన ప్రాణాలు
- మద్యం మత్తు, సెల్ ఫోన్, రాంగ్ రూట్
- చిన్నపాటి నిర్లక్ష్యానికి కుటుంబాలలో విషాదం
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం



నిర్లక్ష్యం..బాధ్యతారాహిత్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి...ప్రధాన రహదారిపై నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుంది. దాని మూలాన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా ఈ ప్రమాదంలో యువత, మహిళలు, చిన్నారులు అధికంగా ప్రాణాలు కోల్పోతుంది. రహదారి భద్రత వారోత్సవాలలో సైతం ఆశించిన స్థాయిలో అవగాహన కల్పించలేకపోవడం, ప్రయాణీకుల కొద్దిపాటి నిర్లక్ష్యం కొన్ని కుటుంబాలకు కోలుకోలేని దెబ్బతీస్తుంది. రెప్పపాటు కాలంలో జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.. ఇలా జిల్లాలో వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళనకి గురి చేస్తున్నాయి. జిల్లాలోని జాతీయ రహదారితోపాటు వాటిని అనుబంధంగా ఉండే సర్వీసు రోడ్లు, రాష్ట్ర రహదారుల్లో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరి ప్రాణాలు స్పాట్‌లోనే గాలిలో కలసిపోతున్నాయి. పెద్ద సంఖ్యలో గాయాలపాలవుతున్నారు. ఈ ప్రమాదాలు వాటి కారణంగా జరుగుతున్న మరణాలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి.

(డి.ఇందిర)
(గుమ్మడిదల-సిరిన్యూస్)

వివరాలు 3 లో

## ఆరోగ్య వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

- పోలీసు కుటుంబాల కోసం సమగ్ర ఆరోగ్య శిబిరం
- 13 రకాల వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు
- సామాన్యులకు భారం కాకుండా అందుబాటులో ప్రభుత్వ వైద్యం
- మంత్రి దామోదర రాజనరసింహ

5




పోలీసులను వారి కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత అని మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ప్రభుత్వం సమాజ భాద్యత తో ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యంకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీసు కుటుంబాల కోసం సమగ్ర ఆరోగ్య శిబిరంను నిర్వహించటం చక్కని ఆలోచన అన్నారు. 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్ లు ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు.

★ సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

## రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి

- చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

6



## ఇక వేగంగా అనుమతులు

- జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తాం
- వెంటవెంటనే మంజూరు చేయాలి
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ పిలుపు
- ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

3

# సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



- సీఐటీయూ రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్ల విడుదల

**టేక్మాల్ అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ అన్నారు. బుధవారం టేక్మాల్ మం డల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగిందనీ అన్నారు. ఈ సందర్భంగా సి ఐ టీ యు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. 4లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000/- అమలు చేయడం లేదన్నారు. పని భారం పెంచుతూ శ్రమను దోచుకుంటుందన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పి.యఫ్, కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటిరోజు 7వ తేదీన బహిరంగ సభ ఉంటుందన్నారు. 8,9 తేదీలలో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభల విజయవంతానికి కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల నాయకులు మల్లేశం, సాయిలు రాములు, సదానందం లక్ష్మీ ,ఉషమ్మ, ఉషయ్య,దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కౌడిపల్లి బీఆర్ఎస్ నాయకులు






**కౌడిపల్లి అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి మద్దతుగా కౌడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్ తోపాటు యువ నాయకులు నవీన్ కుమార్, కౌడిపల్లి మండల యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు గడప గడపకు తిరిగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటల్లను కోరారు.. ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్, యూసుఫ్, రమేష్, అనిల్, శ్రీకాంత్, దశత్ గౌడ్ ప్రచారంలో తదితరులు పాల్గొన్నారు

# గుంతలు పూడ్చేదెప్పుడు

- ప్రమాదాలు అరికెట్టేదెప్పుడు
- చెట్టును ఢీ కొట్టిన కారు
- ప్రమాదానికి గుంతలే కారణం



**చిన్నశంకరంపేట అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** చేగుంట మెదక్ రహదారి కొరివిపల్లి వద్ద గుంతను తప్పించబోయి చెట్టును ఓ కారు ఢీకొన్నది. సంగారెడ్డి డిస్ట్రిక్ట్ నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డి పేట గ్రామానికి చెందిన అవసుల సాయిబాబా అనే వ్యక్తి కుటుంబంతో తమ పాపని వర్గల్ హాస్టల్ లో దింపేందుకు బయలుదేరగా ప్రమాదవశాత్తు గుంతను తప్పించబోయి చెట్టుకును ఢీకొనడం జరిగింది. ఈ ఘటనలో స్వల్ప గాయాలు కాగా పాప కంటికి దెబ్బ తగిలింది.ఆదికారులు స్పందించి చేగుంట, మెదక్ రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- మెదక్ ఆర్డీఓ రమాదేవి



**చిన్న శంకరంపేట అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** రైతుల సమస్యలను పరిష్కరించేందుకు 'భూ భారతి' దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ రమాదేవి ఆదేశించారు.మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న 'భూ భారతి' దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతికి పలు సూచనలు చేశారు. రెవెన్యూ రికార్డులు, భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తును జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు.మీ సేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పకటికప్పుడు పూర్తి చేయాలని, సర్టిఫికెట్లు ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.ఈసమావేశంలో తహశీల్దార్.మాలతి, ఆస్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**మనోహరాబాద్, అక్టోబర్ 22. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులకు స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిటికల మైపాల్ రెడ్డి చేతుల మీదుగా స్టీల్‌వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బలరాం రాజిరెడ్డి ఇటీవలే మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం అతని భార్య గీత, కుమాడు, కూతురు లు వారి సొంత డబ్బులతో 150 మంది విద్యార్థులకు బుధవారం మైపాల్ రెడ్డి చేతుల మీదుగా స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయించారు. రాజిరెడ్డి అకాల మరణం చాలా బాధాకరమని ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మైపాల్ రెడ్డి త పాటు నాయకులు వెంకట్ రెడ్డి, జావిద్ పాషా, శంకర్, కృష్ణారెడ్డి, తప్పేట శ్రీనివాస్, సోములు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యాయులు సానుభూతి వ్యక్తం చేశారు.

# కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



**మనోహరాబాద్, అక్టోబర్ 22. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో జనవరి 4న జాతీయస్థాయి టోర్నమెంట్ కరాటే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు సన్ షైన్ ఛోటా కాన్ కరాటే క్లబ్ ఫౌండర్, అధ్యక్షుడు గ్రాండ్ మాస్టర్ కరాటే మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ లో హీరో సుమన్ చేతుల మీదుగా జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ పోటీల బ్రోచర్ను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. జాతీయస్థాయి టోర్నమెంట్ పోటీలలో పాటించాల్సిన నియమ నిబంధనల పైన హీరో సుమన్ పలు సూచనలు సలహాలను తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాళ్లకల్ తాజా మాజీ వార్డు సభ్యుడు వీరబోయిన నరేష్ ముదిరాజ్, జూనియర్ మాస్టర్ మహేష్, నాగరాజు, లక్ష్మణ్, మహేష్, శ్రీకాంత్, రాజు, బాబి, తనుజ, రిశ్విత, అంజలి, తేజస్విని. తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.







# కార్తీకమాస మొదటిరోజు ప్రత్యేక పూజలు

**అమీన్ పూర్, అక్టోబర్ 22, (సిరిన్యూస్) :** కార్తీకమాసం తొలిరోజు పురస్కరించుకొని బీరంగూడ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి ఆలయంలో రుద్రాభిషేకాలు, అర్చనలు, హోమాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఆకు పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు విరివిగా హాజరై స్వామివారి దర్శనం చేసుకొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగ ఆలయ పాలక మండలి చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగ ఆలయ పరిసరాలు శుభ్రపరచి ప్రత్యేకంగ అలంకరించామని, ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు కల్పించామని, కార్తీక మాస సందర్భంగా ఈ నెల రోజులు పాటు ప్రతిరోజు అంతరాలయంలో ఉదయం ఐదు గంటలకు స్వామివారికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రతి సోమవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మహా మండపం నందు ఏకవార రుద్రాభిషేకం, ప్రతిరోజు ప్రసాద వితరణ, ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ, నవంబర్ 1వ తేదీన ఏకాదశి సందర్భంగ లక్ష బిల్వార్చన, కార్తీక పౌర్ణమి రోజు లక్ష దీపోత్సవం మరియు పల్లకి సేవ ఊరేగింపు, 9-11-2025 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు ఆరుద్ర నక్షత్రం రోజున అన్న పూజ, 15-11-2025 శనివారం ఏకాదశి రోజున లక్ష పుష్పార్చన, 18-11-2025 మంగళవారం మాస శివరాత్రి రోజున సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణం, ఊరేగింపు, కార్తీక మాసం ప్రతి సోమవారం రుద్ర హోమం జరుగును, 21-11-2025 శుక్రవారం పాడ్యమి రోజు ముగింపు (పోలి స్వర్గము) కార్యక్రమాలు కార్తీకమాసం మొత్తం నెలరోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు దీపారాధన కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ పాలకమండలి చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.



## సంగారెడ్డిలో పూలే మార్ట్‌ను సందర్శించిన పట్నం మాణిక్యం




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్ కార్పొరేట్ కార్యాలయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముదిరాజ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పూలే మార్ట్ చైర్మన్ బీరయ్య యాదవ్ ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానం చేశారు. పూలే మార్ట్ కార్యకలాపాలు, సేవా కార్యక్రమాలపై మాణిక్యం ముదిరాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక అవగాహన, స్వయం ఉపాధి ప్రోత్సాహం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియాన్స్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బత్తుల విక్రమ్, గొల్ల శేఖర్, పూలే మార్ట్ కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, ముగింపు సందర్భంగా అతిథులతో సంస్థ ప్రతినిధులు స్మారకచిహ్నాలను అందజేశారు.



## ఆరోగ్య పాలిటి వరం సీఎంఆర్ఎఫ్ సంక్షేమ నిధి

**అమీన్ పూర్, అక్టోబర్ 22, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి కాలనీ చెందిన రాజమౌళి, లింగమయ్య కాలనీకి చెందిన ప్రవీణ్, జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన భారతి ముగ్గురికి సుమారు 1,80,000 విలువచేసే మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పంపిణీ చేసిన మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పాలిటి సంజీవని సీఎంఆర్ఎఫ్ సంక్షేమ నిధి అని, కాంగ్రెస్ హయాంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజల ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అందరం కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నె రవీందర్, రమేష్ యాదవ్, దీపక్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, చుక్కారెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకట్, రామచందర్ రెడ్డి, మల్లారావు, శ్రీకాంత్ రెడ్డి, మస్తాన్ నాయక్, రాము, శ్రీనివాస్, నరేష్, కృష్ణ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చెడుపై మంచి గెలవడమే దీపావళి

- భవితలో దీపావళి వేడుకలు
- భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు





**సదాశివపేట. అక్టోబర్ 22. (సిరి న్యూస్)** భవిత కళాశాలలో దీపావళి వేడుక లను భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, చెడుపై మంచి గెలవడమే దీపావళి పండుగ ప్రాముఖ్యత అని వివరించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని ఆ దేవిని కోరుకోవడం జరిగిందన్నారు. భవిత కళాశాల యాజమాన్యం, లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రహదారుల్లో మృత్యు ఘోష!

## నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి

- కన్నవారికి శోకం తప్ప మిగిలేది లేదు
- గాలిలో కలిసిపోతున్న విలువైన ప్రాణాలు
- మద్యం మత్తు, సెల్ ఫోన్, రాంగ్ రూట్
- చిన్నపాటి నిర్లక్ష్యానికి కుటుంబాలలో విషాదం
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం



(డి.ఇందిర)
(గుమ్మడిదల – సిరిన్యూస్)

వాహనాలతో రోడ్డెక్కితే తిరిగి ఇంటికి వస్తామో రామోనన్నంతగా భయపడుతున్నారు. నిబంధనల ప్రకారం వాహనాలు నడుపుకుని వెళ్లే వారు సైతం ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఎటువంటి ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రమాదాల వల్ల తప్పు చేయని వారు కూడా దుర్మరణం పాలవుతున్నారు. తప్పు చేయకపోయినా తెలియకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఆయా కుటుంబాలు విషాదంలో మునిగిపోతున్నాయి. డ్రైవింగ్ లో నిర్లక్ష్యం మద్యం మత్తులో సెల్ ఫోన్ మాట్లాడుతూ రాంగ్ రూట్ ఇలా అనేక చిన్నపాటి నిర్లక్ష్యాలతో విలువైన ప్రాణాలను ప్రణంగా పెడుతున్నారు. రోడ్డు ప్రమాదాలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన వాహనదారుల తీరులో మాత్రం మార్పు కనిపించడం లేదు. నిత్యం ఏదో ఒక ప్రమాదంతో ప్రాణాలు కోల్పోవడంతో పాటు అంగ వికలాంగులుగా మారుతున్న యువకులలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. దీనితో తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుతుంది. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం మూలాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

### అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫ్లమవుతున్నారని చెప్పవచ్చు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి యువతకు కళ్ళకు కట్టినట్లుగా చిత్రపటాల రూపాలలో వివరించినట్లయితే కొంతమేరకు అవగాహన కల్పించిన వారమవుతాం. కానీ అధికారులు మాత్రం అలాంటి చర్యలు తీసుకున్న సందర్భాలు మాత్రం కనిపిం చడం లేదు.

### అధికంగా ప్రాణాలు కోల్పోతున్న యువత

ద్విచక్ర వాహన ప్రమాదాల బారినుండి యువకులే అధికంగా ప్రాణాలను కోల్పోతున్నారు. అత్యధిక సీసీ సామర్థ్యం కలిగిన బైకులు స్పీడుతో వెళుతూ వేగాన్ని నియంత్రించలేక మృత్యువాత పడుతున్నారు. దీనికి తోడు ఈ మధ్యకాలం చాలా మంది టీనేజర్స్ కార్ డ్రైవింగ్ పట్ల ఆసక్తి చూస్తు న్నారు. గేర్ లేని కార్లు అందుబాటులోకి రావడం వాటిని నడిపే నైపుణ్యం లేకపోవడం వంటి కారణా లు కూడా ప్రమాదాల కారణమవుతున్నాయి. దీనికి తోడు సెల్ ఫోన్ డ్రైవింగ్ రాంగ్ రూట్ మద్యం సేవించి వాహనాలు నడపడం మూలాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు ప్రమాదంతో సభ్యుని కోల్పోయిన కుటుం బాల దగ్గరికి యువత తీసుకెళ్లి ప్రస్తుత కుటుంబం ఎంత మానసిక వేదన గురవుతుందో అన్న విషయాన్ని వారు స్పష్టంగా చూస్తున్నప్పటికీ వారిలో మాత్రం మార్పు కనిపించడం లేదు.



# ఇక వేగంగా అనుమతులు

- జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తాం
- వెంటవెంటనే మంజూరు చేయాలి
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ పిలుపు
- ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్):** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి, అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్‌గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా, భూకమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి, పూర్తి అయిన ఫైళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సనాతన హైందవ ధర్మంలో దాగిన అంతులేని సైన్స్

అంతర్వాణి




మహా భారత రచయిత శ్రీ వేద వ్యాస మహర్షి చేసిన కొన్ని అధ్భుత ప్రయోగాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి..కేవలం ఒక్క మహా భారత గ్రంథంలోనే ఇన్ని ఉంటే, మన రామాయణ, భాగవతాలు, అష్టా దశ పురాణాలు, వేదాలు ఉపనిషత్తులలో ఇంకెన్ని రహస్యాలను, ఇంకెంత విజ్ఞానం దాగి ఉందో?ఇవేమి,నేటి సైన్స్ కి అర్థం కాని ప్రశ్నలు..కానీ ఇలాంటి ప్రయోగాలు ఇప్పుడు సాధ్యం కాకపోయినా లక్షల సంవత్సరాల క్రితమే మన భారతీయ ఋషులు ఈ ప్రయోగాలు ఎలా చేయ గలిగి విజయం సాధించ గలిగారు? ఇప్పటి మిడి మిడి జ్ఞానం ఉన్న మనలో కొంత మంది ఫేక్ అని కొట్టి పడేస్తారు..కానీ లక్షల సంవత్సరాల క్రితం ఆ ఊహ గొప్పదే కదా? ఈ సనాతన హైందవ ధర్మం ఒక అంతులేని సైన్స్.. అందులో పరిశోధన చేసే కొద్దీ అద్భుతాలు ఎన్నో బైటికి వస్తాయిఅని,స్వామి వివేకానంద ఎప్పుడో చెప్పారు.. కాబట్టి మనం పూజించే ప్రతి దైవం సైన్స్ కి ప్రతి రూపము. సైన్స్ ఉంది అంటే, ఖచ్చితంగా దాని **existency** ఉండి తీరుతుంది.. ఎన్నో లక్షల సంవత్సరాల తర్వాత పుణ్య ఫలితంగా ఈ మానవ జన్మ, అందులోనూ, భారత దేశంలో అందులోనూ హిందువుగా పుట్టటం, అందులోనూ, దైవం అంటే నమ్మకం ఉన్న వాడిగా పుట్టటం, అందులోనూ త్రికరణ శుద్ధిగా సనాతన ధర్మాన్ని జీవితాంతం పాటించటం ఒక వరం..మనకి మాత్రమే దక్కిన అరుదైన వరం..హిందూ సాంప్రదాయం ఎంత గొప్పదో మీకు తెలుసా? ఇలా ప్రపంచం కళ్లు తెరవకముందే మన ఋషులు ప్రపంచానికి ఎంత విలువైన విజ్ఞానాన్ని అందించారు. ఎందరో మహానుభావులు! అందరికీ వందనాలు!




## మహా భారత రచయిత శ్రీ వేద వ్యాస మహర్షి చేసిన కొన్ని అధ్భుత ప్రయోగాలు..

1. కేవలం నీటి నుంచి సంతాన ఉత్పత్తి : భీష్ముడు జననం.
2. నేతి కుండలలో పిండాల అభివృద్ధి = ఇప్పటి టెస్ట్ ట్యూబ్ బేబీ ల జననాలు = 100 మంది కౌరవులు ఏక కాల సంవత్సరంలో జననం.
3. పంచ భూతాలు నుంచి, అంటే గాలి, నేల, నీరు, నిప్పు, ఆకాశం నుంచి జననం :

పంచ భూతాలు+కుంతి=పాండవుల జననం..

4. ఆచార్య ద్రోణుడు, భరద్వాజ మహర్షి : టెస్ట్ ట్యూబ్ బేబీలు, కృపాచార్యుడు, కృపి అనే అన్నా చెల్లెళ్ళు కూడా టెస్ట్ ట్యూబ్ బేబీలే.. కానీ ఈ ఇద్దరి టెస్ట్ ట్యూబ్ పిల్లలకి పెళ్లి చేసి తద్వారా మామూలు కలయిక ద్వారా పిల్లలను కనవచ్చా లేదా అన్నది ప్రాక్టికల్ గా ప్రయోగం చేశారు..తద్వారా అశ్వత్థామ జననం..
5. ఒక మనిషి , సూర్యునిలో ఉన్న తేజస్సుని గ్రహించి సూపర్ నాచురల్ ప్రొటెక్షన్ తో బిడ్డ జన్మించటం : సూర్యుడు + కుంతి = కర్ణుని జననం..
6. అగ్ని నుంచి వచ్చే తేజస్సు తో పిల్లలను కనటం : ద్రౌపది, దుష్టద్యుమ్నుల జననం..
7. సాధారణ మానవునికి, ఒక అసాధారణ వనితకి వివాహం : భీముడు + హిడింబి = ఘటోత్కచుడు..
8. ఆడదాన్ని మగ వాడిగా మార్చటం = శిఖండి gender transformation.
9. మగ వాడిని ఆడదానిగా మార్చటం = చిత్ర రధుడు..
10. చేప కడుపున ఆడపిల్ల పుట్టటం : సత్యవతి..




ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి..

కేవలం ఒక్క మహా భారత గ్రంథంలోనే ఇన్ని ఉంటే, మన రామాయణ, భాగవతాలు, అష్టా దశ పురాణాలు, వేదాలు ఉపనిషత్తులలో ఇంకెన్ని రహస్యాలను, ఇంకెంత విజ్ఞానం దాగి ఉందో?

ఇవేమి,నేటి సైన్స్ కి అర్థం కాని ప్రశ్నలు..కానీ ఇలాంటి ప్రయోగాలు ఇప్పుడు సాధ్యం కాకపోయినా లక్షల సంవత్సరాల క్రితమే మన భారతీయ ఋషులు ఈ ప్రయోగాలు ఎలా చేయ గలిగి విజయం సాధించ గలిగారు?

ఇప్పటి మిడి మిడి జ్ఞానం ఉన్న మనలో కొంత మంది ఫేక్ అని కొట్టి పడేస్తారు..కానీ లక్షల సంవత్సరాల క్రితం ఆ ఊహ గొప్పదే కదా?

ఈ సనాతన హైందవ ధర్మం ఒక అంతులేని సైన్స్.. అందులో పరిశోధన చేసే కొద్దీ అద్భుతాలు ఎన్నో బైటికి వస్తాయిఅని,స్వామి వివేకానంద ఎప్పుడో చెప్పారు..

కాబట్టి మనం పూజించే ప్రతి దైవం సైన్స్ కి ప్రతి రూపము. సైన్స్ ఉంది అంటే, ఖచ్చితంగా దాని existency ఉండి తీరుతుంది..

ఎన్నో లక్షల సంవత్సరాల తర్వాత పుణ్య ఫలితంగా ఈ మానవ జన్మ, అందులోనూ, భారత దేశంలో అందులోనూ హిందువుగా పుట్టటం, అందులోనూ, దైవం అంటే నమ్మకం ఉన్న వాడిగా పుట్టటం, అందులోనూ త్రికరణ శుద్ధిగా సనాతన ధర్మాన్ని జీవితాంతం పాటించటం ఒక వరం..మనకి మాత్రమే దక్కిన అరుదైన వరం..

## హిందూ సాంప్రదాయం చాలా గొప్పదో మీకు ఇవి తెలుసా?

- భూమి గోళాకారంలో ఉందని మొదట చెప్పింది మనమే (ఆర్యబట్ట)
- భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని మొదట చెప్పింది మనమే (భాస్కరాచార్య)
- ప్రపంచంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స చేసింది మనమే (సుశ్రుతుడు)
- విద్యుత్ మొట్టమొదట కనిపెట్టింది మనమే (అగస్త్యుడు)
- విమాన శాస్త్రాన్ని అందించింది మనమే (భరద్వాజ మహర్షి)
- భూకంపాలను ముందుగా ఊహించే శాస్త్రమును రాసిన వరాహమిహిరుడు మనవాడే
- గణితం, భౌతికం, ఖనిజం శాస్త్రాల ఎన్ సైక్లోపీడియా అక్షరలక్ష రాసిన వాల్మీకి మహర్షి మనవాడే
- రసాయన శాస్త్రం అందించిన నాగార్జునుడు
- కాస్మోలజీ చెప్పిన కపిలుడు
- అణువులు గురించి వివరించిన కణాదుడుబ్రహ్మాం
- DNA గురించి చెప్పిన బోధిధర్మ
- మేఘ శాస్త్రాన్ని చెప్పిన అత్రి మహర్షి
- మొదటిగా పత్తి నుండి దారాన్ని తీసి వస్త్రాలను తయారుచేసిన ఉత్సమధుడు
- సంగీతాన్ని (స.రి.గ. మ. ప) ప్రపంచానికి అందించిన స్వాతి ముని

ఇలా ప్రపంచం కళ్లు తెరవకముందే మన ఋషులు ప్రపంచానికి ఎంత విలువైన విజ్ఞానాన్ని అందించారు.

విభుధవరుల వలన విన్నంత కన్నంత మనవిచేశాను.

ఎందరో మహానుభావులు! అందరికీ వందనాలు!









" సాహిత్య కళా విభూషణ్ "
చౌడూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# ఆరోగ్య వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

- పోలీసు కుటుంబాల కోసం సమగ్ర ఆరోగ్య శిబిరం
- 13 రకాల వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు
- సామాన్యులకు భారం కాకుండా అందుబాటులో ప్రభుత్వ వైద్యం
- మంత్రి దామోదర రాజనరసింహ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పోలీస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఎన్ఎంజె కాన్సర్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని పిఎస్ఆర్ గార్డెన్ లో జిల్లా పోలీసు కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన సమగ్ర ఆరోగ్య శిబిరంను రాష్ట్ర వైద్య, అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. పోలీసులను వారి కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వం సమాజ భాద్యత తో ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యంకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీసు కుటుంబాల కోసం సమగ్ర ఆరోగ్య శిబిరంను నిర్వహించటం చక్కని ఆలోచన అన్నారు. 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్ లు ఈ హెల్త్ క్యాంప్ లో



పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. సామాన్యుడికి భారం కాకుండా అందరికీ అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ్ అన్నారు. ప్రతి రోజు డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్టంలో 160 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రతి 30 కిలోమీటర్ ల పరిధి లో డయాలసిస్ సెంటర్ ల ఏర్పాటు కు మరో 80 కేంద్రాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వెల్లడించారు. త్వరలో 80 ట్రామా సెంటర్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హై వే లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి గోల్డెన్ అవర్ ను దృష్టిలో పెట్టుకొని అక్కడ ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసి కీమో థెరపీ అందిస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీ, 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, అందోల్ లో నర్సింగ్ కాలేజీ, సంగారెడ్డి లో పారామెడికల్ కాలేజీ, క్రిటికల్



కేర్ బ్లాక్, 5 కొత్త పి హెచ్ సిలను, 3 కొత్త పి హెచ్ సి బిల్డింగ్ లను ప్రారంభించామన్నారు. జిల్లాలో వాట్పల్లి లో సిహెచ్ సి, తెల్లాపూర్ లో యు పి హెచ్ సిలను ఏర్పాటు చేశామన్నారు . పఠాన్ చెరువు , నారాయణ ఖేడ్ ఏరియా ఆసుపత్రులలో, సిహెచ్ సి సదాశివపేటలో డయాలిసిస్ సెంటర్స్ లను ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు మరో 3 సబ్ హెల్త్ సెంటర్స్ లను మంజూరు చేశామన్నారు. సందర్భంగా హెల్త్ క్యాంపులో ఏర్పాటు చేసిన అన్ని విభాగాలను పరిశీలించారు . కియోస్క్ ద్వారా మంత్రి బి పి చెక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐసిసి చేర్మన్ నిర్మల జగ్గారెడ్డి,కలెక్టర్, పి.ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రముఖ వైద్యులు డా.కిరణ్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా రాజు గౌడ్, సెక్రటరీ డా.ఆనంద్, డా.శ్రీధర్, డా.శ్రీహరిలు, జిల్లా పోలీస్ అధికారులు, వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



## సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ మా ప్రథమ కర్తవ్యం

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ, ఐ.యం.ఎ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బందికోసం సమగ్ర ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దమోదర్ రాజానర్సింహా, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లు ముఖ్య అధిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల శ్రేయస్సు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, విధి నిర్వహణలో ఎదుర్కొనే పని ఒత్తిడి, శారీరకమానసిక భారం, సమయానికి భోజనం, విశ్రాంతి లేకపోవడం వంటి సమస్యలు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని భావించి, ఐ.యం.ఎ (ఇండియన్ మెడికల్



అసోసియేషన్) ఆధ్వర్యంలో ఈ సమగ్ర ఆరోగ్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, దంత, హృదయ, మధుమేహం, రక్తపోటు మరియు ఇతర విభాగాలకు చెందిన సుమారు 80-మంది నిష్ణాతులైన వైద్యులు పాల్గొని పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయి ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుంది. ప్రతి పోలీస్ సిబ్బందికి ఒక ఫైల్ మెయింటైన్ చేస్తూ.. తరుచూ వారి ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలరని, ఇలాంటి ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అనంతరం మంత్రి దమోదర్ రాజానర్సింహా మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకై మెడికల్ క్యాంప్ నిర్వహించడం మంచి ఆలోచన అని, నిరంతరం ప్రజల సమస్యలతో పోరాడే పోలీసు సిబ్బంది ఆరోగ్య విషయమై ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ సమగ్ర ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. 24/7 విధి నిర్వహణలో నిమాగ్నమయ్యే పోలీసుల ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ సమగ్ర ఆరోగ్య శిబిర కార్యక్రమంలో డియం అండ్ హెచ్.ఓ నాగనిర్మలా, ఐ.యం.ఎ సంగారెడ్డి అధ్యక్షులు కె.కిరణ్ కుమార్ జిల్లా గ్రంధాలయచైర్మెన్ అంజయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డా.ఆనంద్, డా.రాజు గౌడ్, డా.శ్రీహరి, అదనపు. ఎస్పీ రఘునందన్ రావ్, అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, ఇతర వైద్యులు, జిల్లా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లవేలలా పని చేసి పోలీసులు ఆరోగ్యంగా ఉండడం అవసరం

### టి జి ఐ సి సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలో పిఎస్ఆర్ గార్డెన్స్ లో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ నేతృత్వంలో పోలీసులకు మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా



జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ వైద్య శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులు పై అవగాహన కల్పించుటకై జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ పోలీసులకు దేహదారుద్యం అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ జిల్లాకు సేవ చేయాలని కోరారు నిర్మలా జగ్గారెడ్డి, మాట్లాడుతూ ప్రజల కోసం 24 గంటలు పని చేసి పోలీసులకు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరమని పోలీసుల సేవలు మరువలేనివని ఈ పని ఒత్తిడి వల్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపలేకపోతున్నారని వారికోసం ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్పీని అభినందించారు. అక్కడికి విచ్చేసినటువంటి డాక్టర్ల కు అభినందనలు తెలియజేశారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటూ విధులు నిర్వహిస్తే సమాజం కూడా ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆంజనేయులు, డాక్టర్ ఆనంద్, డాక్టర్ కిరణ్, డాక్టర్ చక్రపాణి, డాక్టర్ హరి కుమార్ గౌడ్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి



- చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
- దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
- అందోల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్):** రాష్ట్రం ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం అందోల్ మార్కెట్ యార్డ్ లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. సంగారెడ్డి జిల్లాలో 216కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం దాన్యం పంటల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్ లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థల ( ఎఫ్ పి ఓ) ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో చెరువు, కుంటలు ఉన్నాయన్నారు. 2005-06 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి సహకారంతో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. నియోజక వర్గంలో వరి, పత్తి పంటలు అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారన్నారు. జిల్లాలో సాగు నీటి వ్యవస్థ కు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్(రెవెన్యూ)మాధురి, అందోల్ ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, కళాలి రమేష్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టారుగా కలెక్టర్ రాహుల్ రాజ్

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం
- ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి.
- మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
- ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధం
- బిల్లులు త్వరగా చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా
- ప్రభుత్వ పాఠశాల , అంగన్వాడి కేంద్రం , ధాన్యం కొనుగోలు కేంద్రం , ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్







**కౌడిపల్లి అక్టోబర్ 22 ( సిరి న్యూస్ )** ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, విద్యార్థులకు గణితం ,ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కౌడిపల్లి మండల వెల్మకన్నె గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ధాన్యం కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు.,మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ , ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి , మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ , సంబంధిత అధికారులు, రైతులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



- తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా, వినతి

**అమీన్ పూర్ (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మండలంలోని అర్హులైన, స్థానికంగా నివాసం ఉంటున్న పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో అమీన్పూర్ తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ, అమీన్పూర్ మండలం, పట్టణంలో వేలాదిమంది అసంఘటిత కార్మికులు గత అనేక సంవత్సరాలుగా స్థానికంగ నివసిస్తూ పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, ట్రాక్టర్, ప్రైవేట్ బస్ డ్రైవర్లు, ఇండ్లలో పని చేసేవాళ్లు,మట్టి పని చేసే వాళ్ళు, ప్రైవేటు స్కూళ్లలో, హాస్పిటల్స్ లో, షాపింగ్ మాల్స్ లో ఇలా అనేకమంది కార్మికులు చాలీచాలని జీతాలతో, సొంత ఇల్లు కొనుక్కోలేక,ఇంటి అద్దెలు కట్టలేక, విద్య, వైద్యం, ఖర్చులు భరించలేక ఆర్థికంగ వెనుకబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ ఉన్నప్పుడు,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనేకమంది అర్హులైన పేదలు ఇంటి స్థలం కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో దాదాపు 5 వేలకు పైన ఇండ్లు నిర్మించి ఉన్నాయని కానీ స్థానికులు ఎవరికీ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రతినిధులు స్థానికంగ నివాసం ఉంటున్న అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని తహసిల్దార్ వెంకటేశం కు వినతి పత్రం అందజేశారు, అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స త్తిబాబు, జిలాని, సునీత , ప ద్మావ తి, మ ల్లేశ ్వరి, సుజాత , లావ ణ ్య, యాదయ్య,రాజేష్ పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ తరఫున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో
# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రచారం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** జూబ్లీహిల్స్ లో విజయమే లక్ష్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరాబోతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మరో సారి దొంగ హామీలతో వస్తుందని విమర్శించారు. ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డు చూపించి ఆరు గ్యారెంటీలా అమలుపై ప్రశ్నించాలన్నారు.

# బాలికలకు కిట్స్ పంపిణీ



**సదాశివపేట. అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో స్ట్రీట్ కాస్ వోక్సన్ నెక్స్ ఎన్జీవో వారు బాలికల ఆరోగ్యము పరిశుభ్రత అనే విషయంపై ఒక్సన్ విద్యార్థులు అవగాహన కల్పించారని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు. 42 మంది విద్యార్థినీలకు మెన్స్ట్రువల్ మాసిక పరిశుభ్రత కిట్స్ అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ కోటయ్య, మహిళా ఉపాధ్యాయురాలు సుమలమ్మ, జ్యోతిర్మయి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్జీవో అధ్యక్షురాలు హారిక ఎర్రంశెట్టి, సెక్రెటరీ హేమంత్ సాయి రాజు, మెంటల్ సుధన్ గారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల వ్యక్తిత్వ అభివృద్ధికి సంబంధించిన అనేకంశాలు తెలియపరచడం జరిగిందని తెలియజేశారు.

# లారా మైనింగ్‌లో పేలుడుపై పూర్తి విచారణ జరపాలి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లక్డారం వార్డులోని లారా మైన్స్ కు సంబంధించిన క్వారీలో ఈనెల 15న మధ్యాహ్నం సమయంలో జరిపిన భారీ పేలుడు పై పూర్తి విచారణ జరిపి పేలుడులో గాయపడ్డ బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఆర్ఓ లకు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా పెరుమాండ్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ లక్డారం పరిధిలోని కొన్ని క్రషర్ల యాజమాన్యాలు కనీస నిబంధనలు పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్డారం గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నిబంధనలను పాటించని మైనింగ్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 15న, లారామైనింగ్ సంస్థకు సంబంధించిన క్వారీలో భారీ పేలుడు జరపగా అందులో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా నిర్లక్ష్యంగా బొలోరో వాహనంలో గుట్టుచప్పుడు కాకుండా తరలించడాన్ని బట్టి చూస్తే లారా మైనింగ్ సంస్థ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అర్థమౌతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి వివరాలు మీడియాకు తెలియడం వల్లా ప్రమాద విషయం వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. మరి వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో? అని కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఆరోజు జరిపిన భారీ పేలుడు వల్లా సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో గల రుద్రారం గ్రామం కంపించిందని ఆ గ్రామం నుండి కొందరు యువకులు వీడియోలు తీయడం చూస్తే పేలుడు తీవ్రత ఇట్టే అర్థమౌతుందని అన్నారు. మైనింగ్, కాలుష్య నియంత్రణ శాఖలోని కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్లా కొందరు మైనింగ్ వ్యాపారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. లారామైనింగ్ సంస్థలో ఈ నెల 15 న భారీ పేలుడు జరపగా ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా ఈ విషయం స్థానికులకు, పోలీసులకు తెలియకుండా లారా మైనింగ్ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా చేసారని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న లారా మైనింగ్ సంస్థలో జరిపిన పేలుడు, బాధితుడిని నిర్లక్ష్యంగా తరలించడం, ప్రమాదాన్ని వెలుగులోకి రాకుండా ప్రయత్నించిన లారా యాజమాన్యంపై పూర్తి విచారణ జరిపి లారా మైనింగ్ సంస్థ పై వెంటనే పోలీస్ కేసు నమోదు చేసి గాయపడ్డ బాధితుడికి కార్మిక చట్టాల ప్రకారం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఎర్రగడ్డ 101వ డివిజన్ పరిధిలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి ఇన్చార్జిల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన బూత్ ఇన్‌ఛార్జ్‌లతో మాట్లాడుతు, ఓటర్ గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చే విధంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ బూత్ ఇన్‌ఛార్జ్ ఘౌస్, సెక్రటరీ షరీఫ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి పాల్గొన్నారు..

**ఆమీన్ పూర్ (సిరిన్యూస్) :**

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు



**రాయికోడ్, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** రాయికోడ్ మండలంలోని ఇందూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక కృషితో బుదేరా నుండి సిరూర్ వరకు నిర్మిస్తున్న రోడ్డులో భాగంగా ఇందూర్ సమీపంలో బ్రిడ్జి నిర్మిస్తున్నారు.బ్రిడ్జి కి స్లాబ్ పనులు పూర్తి అయ్యాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదారి నాథ్ పాటిల్, మామిడి పల్లి మాజీ ఎంపీటీసీ మహంకాళి సందర్శించి, వారు మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలంలో తో పాటు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.





# రైతును సముదాయించిన ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రభుదాస్

**నార్సింగి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** రైల్వే అధికారులు పట్టాదారు రైతు మధ్య పేచీ తో నిలిచిన రహదారి పనులు ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ చొరవ తో పునఃప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని శంఖాపూర్ నుంచి ఖాజాపూర్ వెళ్లే దారిలో రైల్వే గేట్ వద్ద వాహనాల అండర్ పాస్ కోసం నిర్మాణ జరుగుతుంది. అయితే అండర్ పాస్ రోడ్డు కోసం రైల్వే నిబంధనల ప్రకారం 42 ఫీట్ల రోడ్డు నిర్మించాలి. కానీ, అక్కడ రైల్వే కు 32 ఫీట్ల రోడ్డు స్థలం మాత్రమే ఉంది. రోడ్డును వెడల్పు చేయాలంటే గంగారాం కు చెందిన పట్టా భూమి లో నుంచి వెడల్పు చేయాల్సి ఉండగా అందుకు గంగారాం ఒప్పుకోలేదు. దాంతో అండర్ పాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి. రైల్వే అధికారులు ఈ విషయమై కలెక్టర్, రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు విషయాన్ని తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి స్థానిక ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ తెలిపి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ ప్రభుదాస్, ఏఈ పీఆర్ అభినవ్, రైల్వే అధికారుల తో పాటు శంఖాపూర్ చేరుకుని సంభందిత పట్టాదారు రైతు గంగారాం తో సంప్రదించి చర్చించారు. రైల్వే నిబంధనల ప్రకారం రోడ్డు 42 ఫీట్లు చేస్తే భవిష్యత్తు లో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజావసరాల దృష్ట్యా పెద్ద మనస్సుతో కావలసిన భూమిని అప్పగించాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి కావలసిన భూమిని ఇస్తే ప్రజలలో చిరకాలం నిలిచి పోతారని, పర్యవసానంగా భవిష్యత్తు లో ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గంగారాం ప్రజావసరాల కోసం తాను రోడ్డుకు కావలసిన భూమిని ఇస్తానని ఒప్పుకున్నారని, నిర్మాణ పనులు త్వరలోనే మొదలవుతాయని ప్రభుదాస్ తెలిపారు. తన విలువైన భూమిని జనం కోసం ఇచ్చిన భూ దాత గంగారం ను అధికారులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# ఇద్దరు చనిపోవడం బాదాకరం

- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్



**మెదక్ అక్టోబర్ 22 (సిరిన్యూస్):** మెదక్ మండల పరిధిలోని పేరుర్ గ్రామానికి చెందిన చింతకింది అంజమ్మ మృతి చెందగా ఆమె అంత్రక్రియలు మంగళవారం గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వైకుంత దామంలో నిర్వహించారు. అనంతరం కులస్తులు అందరూ కలిసి మంజీరా నదిలో స్నానానికి వెళ్లగా చింతకింది శ్రీకృష్ణ కాలుజారి నీటిలో మునిగిపోయాడు,అతడిని కాపాడడానికి చింతకింది బీరయ్య మంజీరా నదిలోకి దిగాడు. అతను కూడా నీటిలో మునిగి ఇద్దరు గల్లంతయ్యి మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని మార్చరీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు.అనంతరం ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని తెలిపారు.రెండు కుటుంబాలకు రూ 5000 చొప్పున రూ.10000ఆర్థిక సహాయం అందజేశారు. అంత్రక్రియలకు హాజరై స్నానాలు చేస్తుండగా ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, రాము, యాద గౌడ్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

- విద్యార్థులకు వివరంగా వివరించిన ఎస్సై రాజు





**వెల్దుర్తి అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న విధులపై వెల్దుర్తి ఎస్సై రాజు బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఓపెన్ హౌస్ లో భాగంగా వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్ తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడతారు తదితర విషయాలను వివరించడమే కాకుండా విద్యార్థులతో వైర్లెస్ సెట్ లో సంబంధిత అధికారులతో మాట్లాడించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, సాంబయ్య, శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇష్ట పడి విద్యను అభ్యసించాలి



- జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిని మాధవి

**నార్సింగి, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** విద్యార్థులు ఇష్టపూర్వకంగా చదువుకోవాలని, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిని మాధవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, కళాశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించి సిలబస్ ను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు రివిజన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పాఠాలలో విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ చదువు పై ఆసక్తి కలిగేలా బోధించాలన్నారు. వార్షిక పరీక్షలలో గత ఏడాది కన్నా మెరుగైన ఫలితాలను రాబట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో సంభాషిస్తూ విద్యను కష్ట పడి కాకుండా ఇష్ట పడి అభ్యసిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, ఉన్నత చదువులు అభ్యసించడానికి ఇంటర్లీడియట్ ఒక మైలురాయి అని అన్నారు. ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలను సాధిస్తే భవిష్యత్తు కు బంగారు బాట పడుతుందని అన్నారు. తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్, అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నారు.

# ఓపెన్ హౌస్ కార్యక్రమం

- ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట అక్టోబర్ 22 (సిరి న్యూస్) :**చేగుంట పోలీస్ స్టేషన్ లో పోలీసుల అమర దినోత్సవ సందర్భంగా పోలీసులు నిర్వహిస్తున్న విధులపై చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, పట్టణ కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించరు, ఓపెన్ హౌస్ లో భాగంగా పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఉపాధ్యాయ బృందంతో వెళ్లగా విద్యార్థులకు, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి,పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఉన్న రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్ తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడతారు తదితర విషయాలను,విద్యార్థులతో వైర్లెస్ సెట్ లో, సంబంధిత అధికారులతో మాట్లాడించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చైతన్య కుమార్, ఎస్ 2,బీక్య నాయక్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ తో పాటు ఉపాధ్యాయులు, , విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర భద్రకాళి ఆలయాన్ని సందర్శించిన జిల్లా పౌర సరఫరా అధికారి

**కొల్చారం అక్టోబర్ 22( సిరి న్యూస్):** మండల కేంద్రమైన కొల్చారంలోని శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి విఘ్నేశ్వర ఆంజనేయస్వామి విఠలేశ్వర రుక్మిణి సమేత ఆలయాన్ని బుధవారం నాడు కాలే కమిటీ అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి నిత్యానందం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఆలయాన్ని సందర్శించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ప్రతి సంవత్సరం కార్తీక మాసం నాడు పౌర్ణమి సందర్భంగా వీరభద్ర ఆలయ కమిటీ సభ్యులు హాలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేకపూజలతో పాటు సాయంకాలం వేల ఆకాశ దీపాన్ని వెలిగిస్తారు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వివాహకులు ప్రతి సంవత్సరం పండగ వాతావరణంలో నిర్వహిస్తూ ఉంటారు. కార్తీక మాసం సందర్భంగా జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి నిత్యానందం ప్రత్యేక పూజలు సందర్భంగా ఆలయానికి తన వంతు సహాయం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలే కమిటీ అధ్యక్షులు రేగళ్ల ఆనంద్ పాల్వంచ శ్రీధర్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు కఢిలా భాస్కర్ ఆలయ పురోహితులు తదితరులు పాల్గొన్నారు..

# నిరుపయోగంగా ట్రాన్స్ ఫార్మర్



**గుమ్మడిదల, అక్టోబర్ 22 (సిరి న్యూస్) :** జాతీయ రహదారి 765 డి పక్కన ట్రాన్స్ ఫార్మర్ నిరూపయోగంగా ఉంది. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి గ్రామ సమీపాన ఓ పరిశ్రమకు ఎదురుగా జాతీయ రహదారి ప్రక్కన ట్రాన్స్ఫార్మర్ గద్దెను ఏర్పాటు చేయడం జరిగింది. దానిపై ట్రాన్స్ఫార్మర్ను పెట్టి గత మూడు నెలలు కావస్తున్న కనెక్షన్ మాత్రం ఇవ్వడం లేదు. కానీ ఎందుకు ఏర్పాటు చేశారు ఎవరి కోసం ఏర్పాటు చేశారు అన్న విషయం అధికారులకే తెలియాలి. ఈ విషయమై అధికారులు ఏర్పాటు చేసి మరిచిపోయారేమో అన్న సందేహము ప్రయాణికులకు వస్తుంది. అధికారులు తగు చర్యలు తీసుకొని నిరూపయోగంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# శరవేగంగా బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు

- రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- రహదారి విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం
- 45 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్, అక్టోబర్ 22 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి రహదారి విస్తరణ పనులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బంధం కొమ్ము పరిధిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రహదారి విస్తరణ పనుల అంశంలో సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలన్న లక్ష్యంతో చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్ము మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు 45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఏ ఈ సౌమ్య, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





సంగారెడ్డి పట్టణంలో నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ సంగారెడ్డి వారి కూచిపూడి ఉద్యం సిద్దేంద్ర యోగి కళా పీఠం కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో నామినేషన్ల ద్వారా ఎంపిక 25 మంది జోగిపేట, సంగారెడ్డి పట్టణాలకు సంబంధించిన చిన్నారి విద్యార్థులను పీఠానికి తీసుకువెళ్లి నృత్య ప్రదర్శన చేయగా వేంపాటి చిన్న సత్యం గురువు, కొరియోగ్రఫీ గీత యజ్ఞశ్రీ వారి శిష్య బృందం ఆధ్వర్యంలో కొలువైవిత రంగ సాయి అనే పాటపై ఉత్తమ అవార్డు లభించిందని, నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ సంగారెడ్డి వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

**సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్):**